





# శ్రీ రాజశ్యామలాంబ అమ్మవారి శక్తిపీఠం

## మరియు

# వెన్నముద్ద గోపాలకృష్ణ స్వామి వారి దేవస్థానము

భద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా.

సెల్ : 9523456789

Location Map

## శ్రీ రాజ శ్యామలాంబా దేవి ఆలయ ఆవరణలోనే....
## వెన్నముద్ద గోపాలకృష్ణ స్వామి ఆలయం నిర్మాణ దశలో ఉన్నది.

వేద వాఙ్మయాన్ని విభజించిన వేద వ్యాసుని తండ్రి అయిన
పరశురాముని భగవంతుడిని ఈ క్రింది విధంగా నిర్వచించారు

ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసః శ్రియః
జ్ఞాన, వైరాగ్య యో శ్చైవ షణ్ణాం భగ ఇతీంగణ ॥

– విష్ణుపురాణం : 6.5.47

అంటే ఎవరైతే 1. ఐశ్వర్యం 2. బలం 3. కీర్తి 4. సౌందర్యం 5. జ్ఞానం 6. వైరాగ్యం అనే ఆరు ఐశ్వర్యాలని ఏక కాలంలో పరిపూర్ణంగా సదా కలిగి ఉంటారో వారిని భగవంతుడు అని అంటారు అని పరశురాముని నిర్వచించారు.

**ఐశ్వర్యం :** కృష్ణుడు ఎంత ఐశ్వర్యవంతుడంటే, 16,108 మంది గోపికలను పరిణయమాడి 16108 అంతఃపురాలను కట్టించాడు. అవి కూడా బంగారు, పాలరాయి మిశ్రమాలతో కూడిన భవంతులు. ఆ భవంతులలో బంగారు, ఏనుగు దంతాల మిశ్రమంతో చేసిన వస్తువులు ఉన్నాయి. నేల వజ్రవైఢూర్యములతో మాటు చేయబడింది. అన్ని సమయాలలో కూడా కృష్ణుడు 16,108 గోపికలతో ఏక కాలంలో 16,108 కృష్ణులుగా ప్రతి ఒక్క భవంతిలో కూడా ఉన్నాడు.

ఈ రకమైనటువంటి ఐశ్వర్యం కలిగినటువంటి వ్యక్తి మాత్రమే భగవానుడవ్వడానికి అవకాశం ఉంది. ఆ లక్షణం కేవలం కృష్ణ భగవానునిలో మాత్రమే ఉంది.

**బలం :** శ్రీ కృష్ణునిలో గల బలాన్ని గనుక మనం చూసినట్లయితే, అది ఏదో తపస్సుల ద్వారానో, సాధనల ద్వారానో సంపాదించినది కాదు. అన్ని కాలాలలో కూడా సమగ్రమయినటువంటి శక్తి సామర్థ్యములను కలిగిన వాడు కేవలం శ్రీకృష్ణ భగవానుడు మాత్రమే. ఉదాహరణకి తన 3 నెలల వయసులోనే పూతన అనే రాక్షసిని సంహరించాడు. ఏ యోగముచేసి ఆ 3 నెలలలో ఆ శక్తిని సాధించాడు? 7 సం॥ల వయస్సులో గిరి గోవర్ధనాన్ని తన చిటికెన వేలుతో ఎత్తగలిగాడు. ఏ యోగం చేసి ఆ కార్యాన్ని చెయ్యగలిగాడు? బాల్య వయస్సులోనే అనేకమంది క్రూర రాక్షసులని సంహరించాడు. ఏ యోగం చేసి ఆ కార్యాల్ని చేయగలిగాడు? భగవంతుడు ఎల్లవేళలా సంపూర్ణ శక్తివంతుడు. ఆయన శక్తికి ఎవ్వరూ సరిసాటిలేరు. ఎవరయినా తను "భగవాన్" అని చెప్పుకొన్నట్లయితే వాళ్ళు ఈ పై కార్యాలను చేయగల్గిన వారై ఉండాలి.

**కీర్తి :** భగవంతుని యొక్క సౌందర్యం ఎంత దివ్యమయినది అంటే కామ గాయత్రి ప్రకారం $24^{1/2}$ చంద్రుళ్ళు ఈ ప్రకృతిలో ఉన్నారు. ఒక పూర్ణ చంద్రుడిని చూస్తేనే ఎంతో నిర్మలంగా ఆకర్షణీయంగా, తేజోవంతంగా ఉంటుంది. అటువంటిది $24^{1/2}$ చంద్రుళ్ళలో ఉన్నటువంటి తేజస్సు, ఆకర్షణ, నిర్మలత్వం భగవంతుని దివ్య ముఖారవిందములో ఉంటుందని కామ గాయత్రి వర్ణిస్తుంది. అంతటి సౌందర్యవంతుడు భగవంతుడు. గోపికలు కూడా బ్రహ్మను శపిస్తూ ఉన్నారు. "కళ్ళకు కనురెప్పలెందుకు పెట్టావయ్యా? క్షణిక కాలం సేపు ఆ కనురెప్పలు మూసినప్పుడు ఆ శ్రీకృష్ణుని దివ్య మంగళ స్వరూపాన్ని చూడలేక పోతున్నాము. ఆ కనురెప్పలే లేని పక్షంలో తదేకంగా ఆ దివ్యమంగళ స్వరూపాన్ని చూసి తరించేవారము కదా!" అని విలపిస్తున్నారు. అటువంటి సంపూర్ణ సౌందర్యరాశి శ్రీకృష్ణ భగవానుడు.

**జ్ఞానం :** ఈ సృష్టిలో గల జ్ఞానం ఏదయితే ఉందో ఆ జ్ఞానమంతా కూడా దేవాదిదేవుడయిన కృష్ణుడిచ్చినదే. విద్యలలో రాజయినటువంటి (రాజ విద్య) భగవద్గీతను కూడా కురుక్షేత్ర సంగ్రామమునకు ముందు కేవలం అర్ధగంటలో శ్రీకృష్ణుడు అర్జునునికి బోధించాడు. ఎవరయినా "నేను భగవంతుడిని" అని అంటే అతను ఈ అపరిమితమయిన జ్ఞానాన్ని కలిగివుండాలి. అతను అప్పడే అర్హుడవుతాడు. ఆ అర్హత కేవలం జ్ఞాన నిధి అయినటువంటి దేవోత్తమ పురుషుడయినటువంటి శ్రీకృష్ణుని ఒక్కనికే దక్కుతుంది.

**వైరాగ్యం :** ఒక రూపాయి బిళ్ళ మన జేబులో నుంచి జారిపోతే, రోజంతా బాధపడతాం. అనువంటిది, ఈ సృష్టికే కర్త అయినటువంటి భగవంతుడు ఈ సృష్టిని సృష్టించి, మన చేతుల్లో పెట్టి సంపూర్ణ వైరాగ్యమంటే ఏమిటో చాటిచెబుతున్నాడు. ఇంతటి వైరాగ్యం ఉన్నటువంటి వ్యక్తి ఎవరైనా "భగవాన్" అని చెప్పకోవడానికి అవకాశం ఉంది. అయినా, అసలు మనదంటూ ఏదయినా ఉంటే గదా! మనం వైరాగ్యం వ్యక్తపరచడానికి? సర్వం ఆ కృష్ణుడిదే.

# విన్నపము

ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలోనూ విస్తరించి యున్న జగజ్జననీ భక్త జన బృందాలకు, ప్రముఖులకు, వివిధ సందర్భాలలో భద్రిరాజుపాలెంలో కొలువైయున్న శ్రీ రాజశ్యామలాంబాదేవి శక్తి పీఠాన్ని సందర్శిస్తున్న దేవీ భక్త శ్రేణులకు దేవీ ప్రాముఖ్యతను దేవాలయ నిర్మాణ విశిష్టతను అందరికీ అర్థమయ్యే రీతిలో విషయాలను పొందుపరచి, మీ అందరికీ ఉపయోగకరంగా ఉండే రీతిలో ఆధ్యాత్మిక విలువలను అందరి మనసులలో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకమును మీ ముందు ఉంచుతున్నాము.

శ్రీ రాజశ్యామలాంబాదేవి ఆవిర్భావం, విశేషాలు, మంత్రం, జపం, దేవీ ఉపాసనా పద్ధతి, సాధన, జప నియమాలు, కామ్యహోమ విశిష్టత, శ్లోక రూపంలో శ్రీ రాజశ్యామలాంబాదేవి అష్టోత్తర శతనామ స్తోత్రం, వివిధ హోమకుండ ఫలితాలు, మంత్రయోగం మొదలగు సంపూర్ణ వివరములతో దేవీ భక్తులందరికీ ఆచరణ సాధ్యమగు రీతిలో పురాణ సంబంధమైన విశేషాంశములతో అమ్మవారి విశిష్టతను మీకు తెలిపే ప్రయత్నం చేస్తున్నాము.

అమ్మవారి భక్తుల సౌకర్యం నిమిత్తం శ్రీ రాజశ్యామలాంబాదేవి శక్తిపీఠమునకు అనుబంధంగా యాగశాల, గోశాల, భక్తుల సౌకర్యార్థమై వసతి గృహము నిర్మాణం కావించబడి భక్తులకు కొంగుబంగారమై వెలుగొందుచున్నది. మరియు ఇదే ప్రాంగణము నందు శ్రీ వెన్నముద్ద గోపాలకృష్ణ స్వామి వారి దేవాలయము నిర్మాణ దశలో ఉన్నదని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము.

ఈ బృహత్ కార్యక్రమమునకు విరాళములు ఇవ్వదలచుకున్న భక్తవరేణ్యులు ఈ క్రింద ఇవ్వబడిన అకౌంట్ నెంబరుకు లేదా క్యూఆర్ కోడ్‌కు పంపి దేవస్థానము నందు తగు రశీదు పొందగోరుచున్నాము. రూ. 25,116/- విరాళముగా చెల్లించిన వారి కుటుంబ సభ్యుల గోత్రనామములతో శాశ్వత నిత్య గోత్రనామ పూజ, రూ. 10,116/- లు విరాళముగా చెల్లించిన వారికి భక్తుని జీవిత కాలం వరకు ప్రతి శుక్రవారం వారి కుటుంబ సభ్యుల గోత్రనామములతో పూజ మరియు రూ. 3,116/- చెల్లించిన వారికి సంవత్సరంలో వారు కోరిన రోజు వారి కుటుంబ సభ్యుల గోత్రనామములతో శ్రీ రాజశ్యామలాంబ అమ్మవారి శక్తిపీఠం నందు మరియు శ్రీ వెన్నముద్ద గోపాలకృష్ణ స్వామివారి దేవస్థానము నందు పూజ జరిపించబడును. మీరు చెల్లించే విరాళములు ట్రస్ట్ నందు జమచేసి అందు పై వచ్చే వడ్డీతో ఈ దేవస్థానముల అభివృద్ధి మరియు గోశాల నిర్వహణ కొరకు మాత్రమే ఖర్చుచేయబడును.

కావున భక్తులెల్లరు తప్పక ఈ శక్తిపీఠమును సందర్శించి శ్రీ అమ్మవారి, శ్రీ స్వామివార్ల కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

**BACK ACCOUNT DETAILS :**
**SAI RAJASYAMALAMBA AMMAVARI**
**DEVASTHANAM DEVELOPMENT COMMITTEE**
**S/B ACCOUNT NO. : 04760110060971**
**IFSC CODE : UCBA0000476**
**BRANCH : THOTLAVALLURU**

ఇట్లు

ఆలయ వ్యవస్థాపకులు

**శ్రీ కళ్ళం సుధాకర రెడ్డి**, సెల్ : **9523456789**

# శ్రీ రాజ శ్యామలాంబాదేవి వైభవము

**చ**క్కని ఆసనం మీద కూర్చుని, చిలుక పక్కనుండగా వీణని మీటుతూ కలువపూల మాలను, ఎర్రని వస్త్రాలను ధరించి, శ్యామల (లేత నలుపు ఛాయ కలిగిన ఆకుపచ్చని గడ్డిరంగు) వర్ణంతో ప్రకాశించే శ్రీ రాజ శ్యామలాంబా దేవిని ధ్యానిస్తున్నాను.

దశమహావిద్యలలో తొమ్మిదో మహావిద్య శ్రీ రాజ శ్యామల, మాతంగీదేవి వశీకరణ విద్యగా ప్రసిద్ధి చెందిన దేవత. ఈ దేవికే లఘుశ్యామల, ఉచ్ఛిష్ట చాండాలీ, రాజమాతంగీ అనే పేర్లు కూడా ఉన్నాయి. ఈ పేర్లతో విభిన్న మంత్రాలు కూడా మంత్ర శాస్త్రాల్లో చెప్పబడ్డాయి.

మాతంగ మహర్షి కూతురుగా ఈ శ్రీ రాజ శ్యామలాంబా దేవి ఆవిర్భవించిందని, ఈమె శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి మంత్రిణిగా, మణిద్వీపంలో శ్యామలా రూపంతో కొలువైయుంటుందని బ్రహ్మాండపురాణం చెబుతుంది. రాజ శ్యామల అనే పదానికి ఆడ ఏనుగు అనే అర్థం కూడా వుంది. ఏనుగు గణపతి రూపానికి సంకేతం. గణపతి అంటే విజ్ఞానానికి, విద్యకి ప్రతీక. శ్రీ రాజ శ్యామలాంబా దేవి కూడా విద్యకి, విజ్ఞానానికి ప్రతీక. కనుక రాజ శ్యామల అంటే విద్యా ప్రదాయిని అని కొందరు పండితులు చెప్తారు.

## రాజ శ్యామలాంబా దేవి ఆవిర్భావం

మాతంగ మహర్షికి కూతురుగా మాతంగీ దేవి ఆవిర్భవించిన కథనాన్ని అగస్త్య మహర్షికి హయగ్రీవుడు ఇలా చెప్తాడు...

"ఓ అగస్త్య మాతంగుడనే తపోధనుడు మూర్తీభవించిన తపస్సులా ఉండేవాడు. ఆయన తన తపశ్శక్తితో లోకాల్ని సృష్టించగలిగిన శక్తిమంతుడు. అంత గొప్ప తపశ్శాలి. కుమారుడు మాతంగుడు. ఆయన చాలాకాలం రాజరాజేశ్వరీ దేవి మంత్రిణి అయిన శ్యామలాంబా దేవిని గురించి తీవ్రంగా తపస్సు చేశాడు.

మాతంగుడి తీవ్ర తపస్సుకి సంతోషించిన శ్యామలాంబా దేవి ఆయనకి ప్రత్యక్షమై వరం కోరుకోమంది. అప్పుడు మాతంగుడు దేవితో "అమ్మా! నీ దర్శనాన్ని మించిన వరం నాకేమి ఉంటుంది. అయినా, నీవు ఇస్తానన్నావు కనుక ఒక వరం అడుగుతాను. పూర్వం నేను నా స్నేహితుడైన హిమవంతుడితో మాట్లాడే సందర్భంలో, ఆయన నన్ను తక్కువ చేసినట్లుగా ప్రవర్తిస్తూ **"నేను గౌరీ దేవికి తండ్రిని"** నా కన్నా గొప్పవాడెవరు? అని గర్వంగా అన్నాడమ్మా. అప్పటి నుంచీ నాకు కూడా ఒక శక్తికి తండ్రినవ్వాలనే కోరిక ఉండిపోయింది. దయచేసి నువ్వు నాకు కూతురుగా జన్మించు. ఇదే నాక్కావలసిన వరం అనగానే, శ్యామలాంబా దేవి తథాస్తని పలికి, మాతంగ మహర్షి భార్య అయిన సిద్ధిమతికి కలలో కనిపించింది. కొన్నాళ్ళకు సిద్ధిమతి గర్భవతియై ఆడపిల్లను కన్నది. ఆ పిల్ల మాతంగుడి కుమార్తె మాతంగిగా లోకంలో ప్రసిద్ధి చెందింది. ఈమెనే లఘుశ్యామలా అని కూడా అంటారు." అని హయగ్రీవుడు అగస్త్యుడికి మాతంగీదేవి ఆవిర్భావం గురించి చెప్పాడు.

మహా త్రిపురసుందరియైన శ్రీ లలితా దేవి మణి ద్వీపంలో ఉన్న బంగారు ప్రాకారం శ్రీ శ్యామలాంబా దేవికి నివాస స్థానం. ఆ ప్రాకారంలోని కదంబవనం (కడిమిచెట్లు)లో 'శ్రీ లలితాదేవి మంత్రిణిగా విధులు నిర్వహించే శ్యామలాంబా దేవి కొలువైయుంటుంది.

కదంబవనంలో శ్రీ రాజ శ్యామలాంబా దేవి నివాసం ఉండే భవనం ఉన్నప్పటికీ, లలితాదేవికి సేవచేస్తూ ఆమెకి దగ్గరగా ఉండటానికి చింతామణి గృహానికి దగ్గర్లో ఉన్న మహాపద్మాటవీ ప్రాంతంలో, ఆమెకి మరో నివాసం కూడా ఉందని బ్రహ్మాండ పురాణం చెబుతుంది. ఇలా లలితాదేవి మంత్రిణిగా ఉన్న శ్యామలాంబా దేవి, మాతంగ మహర్షి కూతురు **రాజ శ్యామలాంబగా,**

**లఘుశ్యామలగా, ఉచ్ఛిష్ట చాండాలిగా లోకంలో ప్రసిద్ధి చెందిందని, ఈ కథనం ద్వారా మనకి తెలుస్తోంది. ఇక్కడ ఉచ్ఛిష్ట అంటే సామాన్యార్థంలో ఎంగిలి అని వస్తుందిగానీ, విశేషంగా చెప్పాలంటే ఉత్ + శిష్ట = అంటే మిగిలి ఉన్న వాటన్నిటి కన్నా పైన ఉన్నతంగా ఉండేది అని పండితులు చెప్తారు.**

మహాభారత కథనం ప్రకారం ఒక బ్రాహ్మణ స్త్రీకి, మంగలి యువకుడికి పుట్టినవాడు మాతంగుడని, ఇలా వర్ణ సాంకర్యంతో పుట్టిన మాతంగుడు జాతిపరంగా చండాలుడైనాడని, జన్మ సంస్కారం వల్ల ఎంతో తపస్సు చేసి ఇంద్రుడి వరంతో చండదేవుడు అనే పేరు పొందాడని, శ్యామలాంబా దేవి ఇతని భార్య గర్భాన జన్మించిందని, ఇలా చండాలుడుకి జన్మించినందున **చాండాలిగా,** మాతంగుడి కుమార్తె గనుక **మాతంగిగా,** లోకంలో ఈ దేవి ప్రసిద్ధి పొందిందని తెలుస్తోంది.

దశమహా విద్యలలోని బగళాముఖి వాక్కుని స్తంభింపచేస్తే, ఈ దేవి సాధకుడికి వాక్ప్రవాహాన్ని కలిగిస్తుంది. తన ఉపాసకుడికి సంగీత, సాహిత్యాలలో అభినివేశం కలిగించి ఒక సంగీత కళాకారుడుగా, కవిగా, పండితుడుగా లోకంలో ప్రసిద్ధి పొందేలా చేస్తుంది. కాళీ భక్తుడుగా విఖ్యాతి పొందిన కాళిదాస మహాకవి కాళీ దేవితో పాటు శ్రీరాజ శ్యామలాంబా దేవి అనుగ్రహాన్ని కూడా పొంది, దివ్య పారవశ్యంతో ఆ దేవిని – మహావైభవంగా వర్ణిస్తారు.

కడిమిచెట్ల వనంలో, దేవకాంతలైన తన చెలికత్తెలతో విహరిస్తూ, కిరీటాలు ధరించిన దేవతల తలలు తన పాదాల మీద పడుతుంటే, ఆ కిరీటాలలోని మణుల వెలుగుతో తన దివ్యపాదాలు ప్రకాశిస్తుండగా, దివ్య వస్త్రాభరణ భూషిత అయిన పర్వతరాజు కుమార్తె, తన తాంబూల రసాన్ని అందించి, కదంతొక్కే గుర్రంలాంటి కవిత్వాన్ని తనకు ప్రసాదించమని శ్రీరాజ శ్యామలాంబా దేవిని ప్రార్థిస్తాడు.

శివుడికి కూడా మాతంగుడనే పేరుంది. నారద పాంచరాత్రం అనే గ్రంథం శివుడిని చండాలుడుగా, శివపత్నిని చండాలినిగా వర్ణిస్తుంది. ఈ మహావిద్యను ఉపాసించే సాధకుడు సంగీత, సాహిత్య పారంగతుడవుతాడు. మాతంగీ దేవి మరో రూపమైన ఈ ఉచ్ఛిష్ట చాండాలీ దేవి దక్షిణామ్నాయ పశ్చిమామ్నాయాలకు దేవతగా కొలువ బడుతుంది. అంతేకాదు, ఈమె రాజ శ్యామల, సుముఖి, విశ్వమాతంగి, కర్ణమాతంగీ అనే పేర్లతో కూడా ఉపాసించబడుతుంది.

## రాజ శ్యామల

పూర్వం మాతంగమహర్షి కదంబవనంలో తీవ్ర తపస్సు చేయగా, అతడి తపస్సుకి మెచ్చి, ప్రత్యక్షమైన త్రిపురసుందరీ దేవి కళ్ళ వెలుగు నుంచి ఒక మహాశక్తి శ్యామల వర్ణంతో ఆవిర్భవించింది. ఆ శక్తి రాజ శ్యామలా దేవి అనే పేరుతో ప్రఖ్యాతి చెందింది. ఈ దేవి ఎలా ఉంటుందంటే...

నాలుగు చేతుల్లో దండం, కృపాణం (కత్తి) పాశం, అంకుశం అనే ఆయుధాల్ని ధరించి రత్న సింహాసనం మీద కూర్చుని చంద్రరేఖ వెలుగుతుండగా మూడు కళ్ళతో శ్యామల వర్ణంతో ప్రకాశిస్తూ ఉంటుంది...

మహావిద్య అయిన ఈ శ్రీ రాజ శ్యామలాంబా దేవిని ఉపాసిస్తే వాక్శుద్ధి తప్పకుండా సాధకుడికి లభించి తీరుతుందని పురశ్చర్యార్ణవం చెబుతుంది.

దశమహా విద్యలలో తారాదేవి పశ్యంతీ వాక్కుకి, త్రిపురభైరవి పరావాక్కుకి అధిదేవతలైతే మాతంగీదేవి వైఖరీ వాక్కుకి అధిదేవతగా చెప్పబడింది. పరోక్షంగా శ్రీ సరస్వతీ స్వరూపమే రాజ శ్యామల. అందుకే సరస్వతి లాగానే ఈమె కూడా వీణావాదన ప్రియగా కనిపిస్తుంది. ఈమె మంత్రంలో కూడా సరస్వతీ దేవి వాగ్బీజం ప్రధానంగా ఉంటుంది.

## రాజ శ్యామల ఉపాసన పద్ధతి

శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాలలో కొన్ని భేదాలున్నాయి. వాటిలో ప్రధానమైనది సకల స్త్రీ, పురుష వశీకరణాత్మకమైన రాజ శ్యామల కాగా, సంగీత రాజ శ్యామల, సాహిత్య రాజ శ్యామల వంటి భేదమూర్తులు కూడా కనిపిస్తాయి. అలాగే ఉచ్ఛిష్టమాతంగీ మంత్రం, మాతంగీ విద్యలలో కవిత్వ సిద్ధి ప్రదాయినిగా ప్రసిద్ధి గాంచింది. ఈ మంత్రాన్ని ఉచ్ఛిష్ట ముఖంతో ఉపాసించాలి. అంటే నోటిలో దేవికి ప్రీతిపాత్రమైన, తాంబూలాన్ని నములుతూ ఈ మంత్రజపం తాంబూలం (నిశ్యదన్ జపేత్) రాత్రిపూట చేయాలి. అలాగే ప్రతిరోజూ ఈ దేవత ఉపాసన చేసే సాధకుడు తను భోజనం చేసేటప్పుడు కంచంలో చివరి ముద్దను మంత్రం చెప్పి ఉచ్ఛిష్ట మాతంగికి బలిగా సమర్పించాలి. ఉచ్ఛిష్టాన్నేన బలిం దద్యాత్ పశ్యన్నేవ వశం కరోతి అలా నిత్యం బలిని సమర్పిస్తే రాజ శ్యామల అనుగ్రహంతో జగద్వశీకరణ శక్తి లభిస్తుంది. కవిత్వ ప్రదాయినిగా, వశీకరణ శక్తి నిచ్చేదిగా, ప్రసిద్ధి పొందినది మాతంగీ దేవి...

## శ్రీ రాజ శ్యామల సాధన

మొదటిసారి పుష్పవతి అయి ఆ నెత్తురు చుక్కలు అంటుకున్న వస్త్రాన్ని ధరించి, ఒక చేతితో మధుపాత్రని, చెవులకు శంఖాభరణాలని ధరించి, మద్యపానంతో మత్తెక్కిన కళ్ళతో, మధురంగా వీణావాదన చేస్తూ, జుట్టు విరబోసుకున్న రూపంతో శ్యామలాదేవిగా దర్శనమిస్తుంది.

ఈ దేవిని వామాచార మార్గంలో దక్షిణాచార మార్గంలో కూడా ఉపాసించవచ్చు. సాధకుడు దేవతావర్ణమైన చిలక పచ్చరంగు వస్త్రాలను గానీ, ఎర్రని వస్త్రాలను గానీ ధరించాలి. చిలకపచ్చ లేక ఎర్రని పూసల మాలను జపానికి ఉపయోగించాలి. అలాగే ఆసనం కూడా ఇదే రంగుల్లో ఉండాలి. ఇలా ఉచ్ఛిష్ట రాజ శ్యామలాంబా దేవిని గానీ, ఆ దేవి ఇతర రూపాలైన శ్రీ రాజ మాతంగీ, లఘుశ్యామలా, సుముఖీ దేవి మంత్రాలని గానీ నియమపూరితంగా భక్తి శ్రద్ధలతో ఆచరిస్తే విద్య, ఐశ్వర్యం, గొప్ప వశీకరణ శక్తి సాధకుడికి లభిస్తాయని వివరిస్తారు.

కనుక సాధకులు దశమహా విద్యలలో వశీకరణ విద్యగా, సారస్వత ప్రదాయినిగా ప్రసిద్ధి గాంచిన శ్రీమాతంగీ దేవిని ఉపాసించి ఐహికాముష్మిక ఫలాలను పొందవలసిందిగా కోరుకుంటున్నాము...

# శ్రీరాజ శ్యామల మంత్ర పురశ్చరణ విధానం

## మంత్రం అంటే ఏమిటి?

'మననం' చేసే సాధకుడిని అన్ని రకాల విపత్తుల నుండి రక్షించేది కాబట్టి మంత్రం అని పిలువబడుతుంది. **"మం"** అనగా మననం చేసేవాడిని, **"త్ర"** అనగా రక్షించునది, అని మంత్ర శబ్దానికి అర్థం.

## జపం అంటే ఏమిటి?

**జకారో జన్మవిచ్ఛేదః పకారః పాపనాశకః ।**

**జన్మపాప వినాశిత్వా జ్జప ఇత్యభిధీయతే ॥**

**"జ"** అనగా జన్మవిచ్ఛేదన చేసేది అంటే పునర్జన్మ లేకుండా చేసేది

**"ప"** అనగా పాపాల్ని నశింపచేసేది అని జప శబ్దానికి అర్థం.

మంత్ర మహార్ణవం, మంత్రమహోదధి వంటి సుప్రసిద్ధ గ్రంథాలలో వివిధ దేవతా మంత్రాలని ఏ విధంగా జపంచేయాలి? ఏ మాల ఉపయోగించాలి? ఏ ఆసనం మీద కూర్చోవాలి? ఏ సమయంలో చేయాలి? ఏ రంగు వస్త్రాల్ని ధరించాలి? పురశ్చరణ ఏ విధంగా చేయాలి? అనే విషయాలు విపులంగా వివరించబడ్డాయి. ఆ గ్రంథాలలో పేర్కొన్న విధంగా మనం కూడా శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాన్ని పురశ్చరణా పూర్వకంగా జపించాలి. అప్పుడే మంత్రసిద్ధి జరుగుతుంది. ఆ మూలమంత్రంతో స్వయంగా చేసే జపం సత్ఫలితాన్నిస్తుంది.

## పురశ్చరణ అంటే

ఏమంత్రాన్నైనా శాస్త్రోక్తంగా ఒక నియమిత పద్ధతిలో సాధన చేసే విధానాన్ని పురశ్చరణ అంటారు.

**పంచాంగోపాసనే నేష్టదేవతా ప్రీతిదానః ।**

**పురశ్చరతి భక్తస్య తత్పురశ్చరణం ప్రియే ॥**

జపము, హోమము, తర్పణము, మార్జనం, బ్రాహ్మణ భోజనం ఇవి పురశ్చరణలోని పంచాంగాలు. ఈ ఐదు విధాలైన కర్మచేత మనం ఉపాసించే దేవత (శ్రీ మాతంగీ దేవి) సంతోషించి పురః = బిడ్డలమైన మన ముందు, చరతి = సంచరిస్తుంది. కాబట్టి దీనికి పురశ్చరణ అనే పేరు వచ్చింది.

## పురశ్చరణ ఎందుకు?

**జీవహీనోయధాదేహీ సర్వకర్మసు న క్షమః ।**

**పురశ్చరణ హీనో హి తథామంత్రః ప్రకీర్తితః ॥**

జీవంలేని దేహం ఎలాగైతే కార్యసాధనకి పనికిరాదో అలాగే పురశ్చరణ లేని మంత్రం కూడా నిరర్థకమైనదని భావం. కాబట్టి శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాన్ని పురశ్చరణ పూర్వకంగా ఉపాసిస్తేనే ఆ దేవత అనుగ్రహం మనకు లభిస్తుంది.

## పురశ్చరణ సంఖ్య

వివిధ మంత్రశాస్త్ర గ్రంథాలలో వివరించిన ప్రకారంగా ఏ మంత్రానికైనా 1) ఒక లక్ష సార్లు అనగా (108 సంఖ్య గల మాలతో 1000 మాలలు) మూల మంత్రాన్ని జపం చేయాలి. 2) అందులో పదో వంతు అనగా 10 వేల సార్లు ఆ మూలమంత్రంతో హోమం చేయాలి. 3) హోమ సంఖ్యలో పదోవంతు అనగా ఒక వెయ్యి సార్లు ఆ మూలమంత్రంతో తర్పణ చెయ్యాలి. 4) తర్పణ సంఖ్యలో పదోవంతు. 100 సార్లు మూలమంత్రంతో మార్జన లేదా అభిషేకం చెయ్యాలి. 5) అందులో పదో వంతు. 10 మంది బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. ఈ ఐదు పనులతో మంత్ర పురశ్చరణ పూర్తవుతుంది. (ఇక్కడ శాస్త్రంలో బ్రాహ్మణ భోజనం అని వున్నప్పటికీ ఏ పదిమందికైనా భోజనం పెట్టవచ్చు)

## మంత్రోపదేశం

మంత్రశాస్త్ర నియమం ప్రకారం ఏ మంత్రాన్నైనా సిద్ధిపొందిన ఒక గురువు నుండి ఉపదేశం పొంది, పురశ్చరణ పూర్వకంగా ఉపాసించాలి. అలా కాకుండా గ్రంథాలను చూసి సాధన చేస్తే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది. సాధకులు ఈ విషయాన్ని ముఖ్యంగా దృష్టిలో ఉంచుకోవాలి.

మంత్ర జపానికి ఆసనం తరువాత ముఖ్యమైనది జపమాల ఒక్కొక్క దేవతకి ఒక్కోరకమైన మాలని ఉ

పయోగిస్తారు. **"రక్తచందన మాలాతు భోగదా మోక్షదా భవేత్"** అని శాస్త్రంలో చెప్పబడింది.

శ్రీ రాజ శ్యామల జపానికి ఎర్రని పూసలమాల, రక్తచందన మాల, ఆకుపచ్చని పూసలమాల వీటిలో దేనినైనా ఉపయోగించవచ్చు. (మాల 108 పూసలతో వుండాలి)

**గమనిక:** జపమాలని మెడలో ధరించకూడదు.

సాధారణంగా పీతవర్ణంలో వుండే వస్త్రం విష్ణువుకి, ఎరుపు వర్ణంలో వుండే వస్త్రం శక్తి, సూర్యుడు, గణపతికి, సిత వర్ణంలో వుండే వస్త్రం శివుడికి ప్రీతికరములుగా చెప్పబడతాయి.

శ్రీ రాజ శ్యామల మంత్ర పురశ్చరణ చేసే సాధకులు ఎరుపు లేదా ఆకుపచ్చ రంగు పంచె ఉత్తరీయాన్ని ధరించాలి.

**గమనిక:** జపం చేసేటప్పుడు ధరించిన వస్త్రాలతో భోజనం చేయకూడదు.

## జపం చేసే దిక్కు

శ్రీ రాజ శ్యామల దేవి మంత్రాన్ని పురశ్చరణ చేసే సాధకులు తూర్పు లేక ఉత్తరం దిక్కులకు అభిముఖంగా కూర్చుని జపం చేస్తే శుభప్రదంగా వుంటుంది.

## జపం చేయవలసిన రోజులు

సాధారణంగా జపాన్ని సాధకులు తమకు అనువైనన్ని రోజులలో 10 లేక 20 లేక 40 రోజులలో జపాన్ని పూర్తి చేయవచ్చు. అయితే తాము స్వీకరించిన రోజుల్లో మొత్తం జపసంఖ్యని ఆ రోజులకి అనుగుణంగా విభాగించుకుని ప్రతిరోజూ అదే సంఖ్య తగ్గకుండా జపం చేయాలి. ఉదా: 10 రోజులు స్వీకరిస్తే 1 లక్ష జపాన్ని (అనగా వేయి మాలలు) రోజుకి 100 × 10 చొప్పున మొత్తం పదిరోజులకి 1000 మాలలు జపం చేయాలి. ఇదేవిధంగా మీరు స్వీకరించిన రోజులను బట్టి జపమాలల సంఖ్యను సమంగా స్వీకరించి జపం చేయాలి.

# జపం పద్ధతులు

1. వాచికం (పైకి వినబడేలా చేసేది) 2. ఉపాంశువు (పెదవులతో పైకి వినబడకుండా నోటితో చేసేది) 3. మానసికం (పెదవులు కదలకుండా నోటితో కాకుండా కేవలం మనసులోనే జపించేది). పై మూడింటిలో మానసికమే ఉతమమైనది. కాబటి శ్రీ రాజ శ్యామలాంబా దేవి రూపాన్ని మనసులో ధ్యానిస్తూ మంత్రాన్ని స్పష్టంగా కళ్ళు మూసుకునిగానీ, నాసికాగ్రం పై దృష్టి నిలిపిగానీ, మానసికంగా జపం చేయాలి

## జపం చేయటానికి మంచి రోజు

శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాన్ని పురశ్చరణా పూర్వకంగా అనుష్ఠానం చేయాలనుకునే సాధకులు బహుళ అష్టమి నుంచి అమావాస్య వరకు జపం చేస్తే సత్వర ఫలితం లభిస్తుంది. శ్రీ రాజ శ్యామలాంబా దేవిని సాత్త్విక, తామస విధానాల్లో ఉపాసించవచ్చు, కనుక శుక్ల పక్షంలోని మంచి తిథులను కూడా జపానికి స్వీకరించవచ్చు.

## జపస్థానం

శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాన్ని జపించాలనుకొనే సాధకులు – మంత్రశాస్త్రంలో చెప్పిన విధంగా...

సాధారణంగా పుణ్యక్షేత్రం, నదీతీరం, గుహ, పర్వతాగ్రం, తీర్థ ప్రదేశాలు, సాగర సంగమ స్థలాలు, పవిత్ర వనాలు, జనసంచారం లేని ఉద్యానవనాలు, బిల్వవృక్ష మూల ప్రదేశాలు, కొండలు, దేవాలయాలు, సముద్ర తీరాలు, స్వగృహాలు. ఇవన్నీ పురశ్చరణకు స్థానాలుగా చెప్పబడ్డాయి. కనుక ఈ ప్రదేశాలలో ఎక్కడైనా జపం చేయవచ్చు. అయితే దశమహావిద్యలు కొలువున్న అత్యంత శక్తివంతమైన స్థలం కామాఖ్యా పీఠం. అస్సాంలోని గౌహతీ దగ్గర నీలాచలం పై నెలకొన్న ఆ కామాఖ్య పీఠంలో సాధన చేస్తే త్వరగా సాధకులకు శ్రీ రాజ శ్యామలాంబా దేవి అనుగ్రహం లభిస్తుంది.

## జపానికి ఆసనం

మంత్ర జపానికి ఆసనం చాలా ముఖ్యమైనది. అసలు ఆసనం అంటే

**"ఆ"** అనగా ఆత్మ సాక్షాత్కారాన్ని కలిగించేది.

**"స"** అనగా సర్వరోగాలని హరించేది.

**"నం"** అనగా నవ సిద్ధులను ఇచ్చేది 'ఆసనం' అని చెప్పబడుతుంది.

శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రం జపం చేయటానికి ఆసనం ఎంతో అవసరం. ప్రతిరోజూ ఒక శుభస్థానంలో కూర్చుని జపంచేయాలి కాబట్టి, వేసుకునే ఆసనం కూడా దేవతకు ఇష్టమైన రంగులో ఉండేలా చూసుకోవాలి. శ్రీ రాజ శ్యామలాంబా దేవికి ప్రీతికరమైన రంగులు ఎరుపు – ఆకుపచ్చ, కనుక ఈ రంగుల్లో ఉండే ఆసనాన్ని ఉపయోగించాలి.

**"కుశాసనే మంత్రసిద్ధిర్నా కార్యా విచారణా"** అని శాస్త్రంలో చెప్పబడింది. కాబట్టి దర్భాసనం మంత్రసిద్ధికి తోడ్పడుతుంది. కనుక దర్భాసనం మీద ఎర్రని – ఆకుపచ్చని రంగులు గల చిత్రాసనాన్ని వేసుకుని జపం చేయవచ్చు.

**గమనిక :** క్రింద కూర్చోలేనివారు, శరీరం సహకరించనివారు, వృద్ధులు కుర్చీలో ఆసనం వేసుకుని జపం చేసుకోవచ్చు. హోమం చేసుకోవచ్చు.

## జపమాల జపం చేసే విధానం

జపాన్ని చేసే సాధకులు జపమాలని ఉంగరం వేలుమీద ఉంచి బొటనవేలు, మధ్యవేలు ఈ రెండింటితో మాలలోని పూసని, మంత్రాన్ని జపిస్తూ తనవైపుకి లోనికి లాక్కోవాలి. కొలికి పూస వేలికి తగిలేవరకూ లెక్కించి దీనిని దాటకుండా మాలని వెనక్కి తిప్పి మరల జప గణన చేయాలి. చూపుడువేలు మాలకు తగలకుండా, జపమాల నేలకు తగలకుండా, క్రిందకు జారిపడకుండా, సాధకుడు జాగ్రత్తపడాలి.

**(గోముఖం అనగా జపం చేయటానికి ఉపయోగించే సుచిని వినియోగించుడి)**

## మంత్రాన్ని ఎలాజపించాలి?

ఉచితాసనం మీద కూర్చుని మాలను స్వీకరించి జపాన్ని చేసే సాధకుడు. **"అక్షరాక్షర సంయుక్తం జపేన్మౌక్తిక పంక్తివత్"** ముత్యాల వరసలాగా అక్షర అక్షరం స్పష్టంగా వుండేలా అక్షరాక్షర సంయుక్తంగా జపించాలి.

**గమనిక :** 1) అలాగే మాలని ఎవరికంటా పడకుండా గోముఖం సంచిలో వుంచిగానీ, ఉత్తరీయం అడ్డుగా వుంచిగానీ జపం

చేయాలి. 2) జపమాలను క్రింద పడవేయకూడదు. 3) ప్రతిరోజూ నియమిత జపం పూర్తయిన తరువాత జపమాలను పవిత్రమైన ప్రదేశంలో వుంచాలి.

## జప నియమాలు

**సత్యేనాపి నభాషేత జపహోమార్చనాదిషు ।**
**అన్యథానుష్ఠితం సర్వం భవత్యేవ నిరర్థకం ॥**

జపం చేసేటప్పుడు, హోమం చేసేటప్పుడు, పూజలు చేసేటప్పుడు సత్యమైన, అత్యవసరమైన విషయాల గురించైనా సరే మధ్యలో ఇతరులతో ఏమీ మాట్లాడకూడదు. అలా మాట్లాడితే ఆ జపం, హోమం, పూజ నిరర్థకమవుతాయి. కాబట్టి జాగ్రత్త వహించి ఎవరితో మాట్లాడకుండా శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాన్ని ఏకాంతంగా అనుష్ఠానం చేయాలి.

## జపంలో ధ్యానం

శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాన్ని తదేకదీక్షతో జపం చేస్తున్నప్పుడు కొంత మంది సాధకులకు ఏకాగ్రస్థితి వచ్చి మంత్ర జపం ఆగిపోవచ్చు. ఆ సమయంలో శ్రీ రాజ శ్యామలాంబా దేవి దివ్య మంగళాకారాన్ని దర్శిస్తూ తాదాత్మ్యంలో వుండిపోవచ్చు. ఆ స్థితి చాలా గొప్పది. ఆ స్థితిలో వున్నంత సేపు వుండి, తిరిగి సాధారణ స్థితికి వచ్చాక మరల జపాన్ని ప్రారంభించవచ్చు.

## జపాన్ని ఏ సమయంలో చేయాలి?

**నక్తంచరాః దేవతాః** దేవతలు రాత్రులలో సంచరిస్తారు అని శాస్త్ర వచనం. కాబట్టి శక్తి సాధనలని సాధారణంగా రాత్రి 9 గంటల నుండి 2 గంటల వరకు ఆచరిస్తారు. శ్రీ రాజ శ్యామలాంబా దేవి మంత్రాన్ని ఉదయం పూట కూడా జపం చేయవచ్చు.

# శ్రీరాజ శ్యామల అష్టోత్తర శతనామస్తోత్రం

## శ్రీభైరవ్యువాచ

**భగవాన్ శ్రోతు మిచ్ఛామి రాజ శ్యామలంగ్యాః శతనామకమ్**
**యదుహ్యం సర్వతంత్రేషు నకస్యాపి ప్రకాశితమ్ ॥** 1

**శ్రుణు దేవి ప్రవక్ష్యామి రహస్యాతిరహస్యకమ్ ।**
**నాఖ్యేయం యత్ర కుత్రాపి పఠనీయం పరాత్పరమ్ ॥** 2

**యస్యైకవారపఠనాత్ సర్వే విఘ్నాః ఉపద్రవా ।**
**నశ్యంతి తక్షణాదేవి వహ్నినా తూలరాశివత్ ॥** 3

**ప్రసన్నా జాయతే దేవి రాజ శ్యామల చాస్య పాఠతః ।**
**సహస్ర నామపఠనే యత్ఫలం పరికీర్తితమ్ ॥**
**తత్కోటి గుణితమ్ దేవి నామాష్ట శతకమ్ శుభమ్ ॥** 4

## వినియోగః

**ఓం అస్య శ్రీ రాజ శ్యామలంగీ శతనామ స్తోత్రస్య భగవన్ మతంగ ఋషిః**
**అనుష్టుప్ఛందః రాజ శ్యామలంగీ దేవతా మాతంగీ ప్రీతయే పాఠే వినియోగః**

మహామత్తమాతంగినీ సిద్ధిరూపాతథా
యోగినీ భద్రకాళీ రమా చ
భవానీ భయప్రీతిదా భూతియుక్తా
భవారాధితా భూతి సంపత్కరీ చ ॥ 1

జనాధీశమాతా ధనాగారదృష్టి
ర్ధనేశార్చితా ధీరవాపీ వరాంగీ
ప్రహృష్టా ప్రభారూపిణీ కామరూపా
ప్రకృష్టా మహాకీర్తిదా కర్ణనాళీ ॥ 2

భగా ఘోరరూపా భగాంగీ భగాహ్యా
భగప్రీతిదా భీమరూపా భవానీ
మహాకౌశికీ కోశపూర్ణా కిశోరీ
కిశోరప్రియా కాళికా దందయిూహా ॥ 3

మహాకారణా కారణా కర్మశీలా
కపాలీ ప్రసిద్ధా మహాసిద్ధిఖండా ।
మకారప్రియా మానరూపా మహేశో
మనోల్లాసినీ లాస్య లీలాలయాంగీ ॥ 4

క్షమాక్షేమశీలా క్షపాకారిణీ చా
క్షయప్రీతిదా భూత యుక్తాభవానీ ।
భవారాధితా భూతీసత్యాత్మికా చ
ప్రభోదాసితా భానుభాస్వత్కరా చ ॥ 5

దరాధీశమాతా ధనాగార దృష్టి
ర్ధనేశార్చితా ధీవరా ధీవరాంగీ
ప్రకృష్ట ప్రభారూపిణీ ప్రాణరూపా
ప్రకృష్ణ స్వరూపా స్వరూప ప్రియా చ ॥ 6

చలత్కుండలా కామినీ కాంతయుక్తా
కపాలాచలా కాలకోద్ధారిణీ చ
కదంబప్రియా కోటరీ కోటరేహా

క్రమా కీర్తిదా కర్ణరూపాచ కాక్ష్మీ ॥ 7

క్షమాంగీ క్షయ ప్రేమరూపా క్షయా చ
క్షయాక్షా క్షయాహ్వాక్షయా ప్రాంతరా చ
క్షవత్కామినీ క్షారిణీ క్షీరపూర్ణా
శివాంగీ చ శాకంబరీ శాక దేహా ॥ 8

మహాశాకయజ్ఞ ఫలప్రాశకా చ
శకాహ్వా శకాహ్వా శకాఖ్యా శకా చ
శకాక్షాంతరోషా సురోషా సురేఖా
మహాశేషయజ్ఞోపవీత ప్రియా చ ॥ 9

జయంతీ జయా జాగ్రతీ యోగ్యరూపా
జయాంగా జపధ్యాన సంతుష్టసంజ్ఞా
జయ ప్రాణరూపా జయ స్వర్ణదేహా
జయ జ్వాలినీ యామినీ యామ్య రూపా ॥ 10

జగన్మాతృరూపా జగద్రక్షణా చ
స్వధాదౌషడంతా విలంబా విలంబా,
షడంగా మహాలంబరూపాసి హస్తా
పదాహారిణీ హారిణీ హారిణీ చ॥ 11

మహామంగళా మంగళప్రేమకీర్తిః
నిశుంభ క్షిదా శుంభదర్పత్వహా చ
తథా నందబీజాది ముక్తి స్వరూపా
తథా చండ ముండాపదా ముఖ్యచండా ॥ 12

ప్రపచండా.. ప్రచండా మహాచండవేగా
చలచ్చామరా చామరా చంద్రకీర్తిః
సుచామీకరా చిత్ర భూషోజ్జ్వలాంగీ
సుసంగీత గీతం చపాయాదపాయాత్ ॥ 13

ఇతి తే కథితం దేవి నామ్నా మష్టోత్తరం శతమ్ ।
గోప్యం చ సర్వతంత్రేషు గోపనీయం చ సర్వదా ॥ 14

ఏతస్య సతతాభ్యాసా త్సాక్షాద్దేవో మహేశ్వరః
త్రిసంధ్యాం చ మహాభక్త్యా పఠనీయం సుఖోదయం ॥ 15

నతస్యదుష్కరం కించి జ్ఞాయతే స్పర్శతః క్షణాత్ ।
సుకృతం యత్తదేవాప్తం తస్మాదావర్తయేత్సదా ॥ 16

సదైవ సన్నిధౌ తస్య దేవీ వసతి సాదరమ్ ।
అయోగా యేత ఏవాగ్రే సుయోగాశ్చ భవంతి వై ॥ 17

త ఏవ మిత్ర భూతాశ్చ భవంతి తత్ప్రసాదతః ।
విషాణి నోపసర్పంతి వ్యాధయో న స్పృశంతి తాన్ ॥ 18

లూతా విస్ఫోటకాః సర్వే శమం యాంతి చతక్షణాత్ ।
జరాపలిత నిర్ముక్తః కల్పజీవీ భవేన్నరః ॥ 19

అపికింబహునోక్తేన సాన్నిధ్యం ఫలమాప్నుయాత్ ।
యావన్మయాపురాప్రోక్తం ఫలం సాహస్రనామకమ్ ॥ 20

తత్సర్వం లభతే మర్త్యో మహామాయా ప్రసాదతః

ఇతి శ్రీ రుద్రయామళ రాజ శ్యామలంగీ శతనామస్తోత్రం సమాప్తమ్ !

## వివిధ హోమకుండ ఫలితాలు

**సర్వసిద్ధికరం కుండం చతురస్రముదాహృతం ।**
**పుత్రప్రదం యోనికుండం మర్ధేద్వాభం శుభప్రదం ॥**

**శత్రుక్షయకరం త్ర్యస్రం వర్తులం శాంతికర్మణే ।**
**ఖేదమారణయోః కుండం షడస్రం పద్మసన్నిభమ్ ॥**

**వృష్టిదం రోగశమనం కుండమష్టా సమీరితం ।**
**విప్రాణాం చతురస్రంస్యాద్రాజాం వర్తులమిష్యతే ॥**

**వైశ్యానామర్ధచంద్రాభాం శూద్రాణాం త్ర్యసమీరితం ।**
**చతురస్రంతు సర్వేషాం కేచిదిచ్ఛంతి తాంత్రికాః ॥** (శారదా తిలకం 3వ పటలం)

సుప్రసిద్ధమంత్రశాస్త్ర గ్రంథం "శారదాతిలకం"లో చతురస్ర కుండలంలో హెమం చేస్తే సర్వసిద్ధులు లభిస్తాయని, సంతానం కోసం యోనికుండాన్ని ఉపయోగించాలని, అర్థచంద్రకుండ సర్వశుభప్రదమని, త్ర్యసకుండం శతృనాశనానికి ఉపయోగిస్తుందని, వర్తులాకారం కుండంలో చేసే హోమం శాంతి ప్రదమని, షడస (ఆరుకోణాల) కుండం మారణకర్మల కోసమని, పద్మాకార కుండంలో హోమం సంపదనిస్తుందని, అష్టాస్రకుండం (ఎనిమిది కోణాల) రోగనాశనాన్ని కలిగించి ఆరోగ్యాన్ని ఇస్తుందని చెప్పబడింది. అలాగే బ్రాహ్మణ వర్ణం వారు చతురస్రకుండాన్ని, క్షత్రియులు వర్తులాకార కుండాన్ని, వైశ్యులు అర్థచంద్రకుండాన్ని, శూద్రవర్ణంవారు త్ర్యసకుండాన్ని ఉపయోగించడం శ్రేయస్కరమని, చతురస్రకుండం అన్నీ వర్ణాలవారికి శుభప్రదమైనదని తెలియజేయడం జరిగింది. కనుక సాధకులు కామ్య హోమాన్ని ఆచరించేటప్పుడు మీకున్న కామ్యాన్ని అనుసరించి, దానికి తగిన హోమకుండాన్ని ఏర్పరుచుకొని అందులో హోమాన్ని చేస్తే అభీష్టఫలాన్ని పొందగలరు.

# మంత్ర యోగం

దశమహావిద్యా సూత్రాలు రచించిన బహు మంత్ర సిద్ధ పురుషులు శ్రీ కావ్యకంఠ వాశిష్ఠ గణపతిముని. మంత్ర సిద్ధి పొందాలనుకునే సాధకుడు ఆచరించవలసిన ఉపాసనా విధానాన్ని ఆయన రచించిన ఉమాసహస్రంలో ఇలా వివరిస్తారు.

**చక్షుర్విధాయాచల మస్తరేణ - ప్రాణం ప్రపశ్యన్ మనువర్ణరూపం ।**

**సంసేవతే చేత్సకలస్య ధాత్రీం - సర్వేష్టలాభో విదుషః కరస్థః ॥**

(శ్లో 23, స్తబకం 39, ఉమా సాహసం.)

మంత్ర సాధకుడు తన కళ్ళని మూసుకుని నిశ్చలంగా ఏకాగ్రమైన మనస్సుతో, మంత్రాక్షర రూపమైన ప్రాణాన్ని (శ్వాసని) చూస్తూ (గమనిస్తూ), విశ్వపోషణకారిణి అయిన జగదంబను (మంత్ర దేవతను) సేవిస్తే, వారికి సర్వాభీష్ట ఫలం దక్కుతుంది.

కాళీ, భువనేశ్వరీ, ప్రచండచండి (ఛిన్నమస్తా) లలితాదేవి బీజాక్షరాలైన **క్రీం హ్రీం హూం శ్రీం** అనే ఏకాక్షర మంత్రాలుగానీ, శ్రీ లలితాదేవి పంచదశాక్షరీ మంత్రం గానీ, సర్వేశ్వరీ శక్తి జగన్మాత అవతారాలైన, దశమహావిద్యల మంత్రాలను గానీ, జపించే వారికి ప్రాణశక్తి వశమౌతుంది. అలాంటి ప్రాణశక్తి వశమైన సాధకుడికి అన్ని రకాల సిద్ధులు వశమవుతాయి.

మరకతశ్యామ వర్ణంతో ప్రకాశించే శ్రీమాతంగీదేవి దశమహావిద్యలలో తొమ్మిదవ మహావిద్య. వశీకరణ దేవతగా ప్రశస్తి పొందిన మాతంగీ దేవికి వైశాఖమాసం శుక్లపక్ష తదియా తిథి ప్రీతిపాత్రమైనది. రాజమాతంగీ, లఘుశ్యామలా, ఉచ్ఛిష్టచండాలి, అనే పేర్లతో కూడా ఈ దేవిని వ్యవహరిస్తారు. ఈ దివ్య స్వరూపిణి ఉపాసనవల్ల వాక్శుద్ధి, సకల రాజ స్త్రీ పురుష వశీకరణా శక్తి, ఐశ్వర్య ప్రాప్తి సాధకుడికి లభిస్తాయి.

## అభిషేకం - అలంకారం - అర్చన - హోమం - మహా నివేదన - మంగళ హారతులు

**గమనిక :** దేవీ భక్తులంతా ఈ శక్తిపీఠం నందు జరుగు విశేష హోమ కార్యక్రమాల్లో పాలుపంచుకొని తరించి శ్రీ రాజ శ్యామలాంబా దేవి అపార కరుణకు పాత్రులై పుణ్యశీలురై సుఖశాంతులతో వర్ధిల్లగలరని సంపూర్ణముగా ఆశిస్తున్నాము.

శ్రీ రాజశ్యామలాంబా దేవి అమ్మవారిని ఎవరైననూ ముందుగా మనసులో ఏదైనా కోరికను స్థిరంగా ఏర్పాటు చేసుకొని, భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో, పుణ్య కర్మలతో ఆ దేవిని కొలుస్తూ నిత్యం ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణాలు చేసి, పుష్పాలతో అర్చించి పాయసాన్నం నివేదించి గుడి ప్రాంగణంలో నిద్రచేసి, మొక్కుబడులు సమర్పించుకొని దేవీ దీక్షలో పాల్గొని నిరంతరం నామ జపం చేస్తూ ఉన్న వారికి అన్ని కోర్కెలు సఫలమగును.

సాధారణ మానవ జీవితానికి అవసరమైనవి అనగా వివాహము కాని వారికి వివాహ యోగం, ఉద్యోగ భద్రత లేని వారికి ఉద్యోగ స్థిరత్వం, సంతానం ఆలస్యమైన వారికి సంతాన యోగం, విద్యలో వెనుకబడిన వారికి విద్యాయోగం, స్థిరనివాసం లేని వారికి గృహయోగం, వాహనం లేని వారికి వాహనయోగం ఇటువంటి మానవ సహజమైన కోరికలు సిద్ధించాలంటే శ్రీరాజ శ్యామలాంబా దేవిని అర్థించి, పూజించి, సేవించి, తరించాలి.

# కామ్య హోమాలు

శాస్త్రంలో చెప్పిన విధంగా శ్రీ రాజశ్యామలాంగీ మంత్రాన్ని పురశ్చరణ చేసిన సాధకుడు తదుపరి ఈ క్రింది తెలిపిన విధంగా కామ్య హోమాన్ని ఆచరించవచ్చు.

1. మల్లి, జాజి, పున్నాగ పూలతో హోమం చేస్తే సాధకుడికి ఐశ్వర్యం లభిస్తుంది.
2. మారేడు పళ్ళతో గానీ, ఆకులతో గానీ హోమం చేస్తే అధికారం, ఉద్యోగం లభిస్తుంది.
3. కమలాలతో హోమం చేస్తే సంపదలు కలుగుతాయి.
4. ఎర్ర కలువలతో హోమం చేస్తే వశీకరణ శక్తి లభిస్తుంది.
5. తేనెతో చేసే హోమం అన్ని రకాల పనుల్ని సిద్ధింపజేస్తుంది.
6. త్రిమధురాలతో (పాలు, తేనె, నేయి) ఉప్పు కలిపి హోమం చేస్తే సౌందర్యవతుల్ని ఆకర్షించే శక్తి వస్తుంది.
7. పాలలో తిప్పతీగని ముంచి హోమం చేస్తే జ్వరం పోతుంది.
8. దుర్వా(గరిక)తో హోమం చేస్తే ఆయుష్య వృద్ధి కలుగుతుంది.

**మాణిక్య వీణా ముపలాలయంతీం మదాలసాం మంజుల వాగ్విలాసాం, ।**
**మహేంద్ర నీలద్యుతి కోమలాంగీం మాతంగ కన్యాం మనసా స్మరామి ॥**

a a a

అమ్మవారి దివ్య సంకల్పంతో విరాజిల్లుతున్న ఈ చరాచర సృష్టిలో అన్ని జన్మలలో కెల్ల ఉత్తమమైనది మానవ జన్మ అని అందరికీ తెలిసిన విషయమే. అశాశ్వతమైన ఈ మానవ జన్మలో జన్మ సార్థకమయ్యే విధంగా జీవిస్తున్న ఒకానొక దశలో శ్రీరాజ శ్యామలాంబా దేవి అనుగ్రహం పుష్కలంగా కలిగి ఆధ్యాత్మిక భావాలతో, సేవా సంకల్పంతో నిండిన హృదయం కలిగిన గౌరవనీయులైన శ్రీ కళ్ళం సుధాకర రెడ్డి గారి ఆలోచనలలో ఎగసిన సంపూర్ణ భక్తి భావ తరంగమే శ్రీరాజ శ్యామలాంబా దేవి ఆలయ నిర్మాణానికి శ్రీకారమైనది.

అమ్మవారి అనుగ్రహంతో ఎవరైనా ఏదశకైనా చేరుకోవచ్చు అనే అచంచల విశ్వాసం సుధాకర రెడ్డి గారి సొంతం. ముఖ్యంగా శ్రీరాజ శ్యామలాంబా దేవి సుధాకర రెడ్డి గారి మనస్సులో గొప్ప సంకల్పాన్ని కలిగించింది. మంగళ కరమౌ తన దివ్యరూపాన్ని ఆలయంలో ఆయనచే ప్రతిష్ఠించుకొనేలా వారి పాలిట వరప్రదాయినియై, ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే మొట్టమొదటిగా శ్రీ రాజ శ్యామలాంబాదేవి దేవస్థానం భద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా యందు నిర్మాణం గావించుకున్నది.

**- శరణం రవి శంకర్**
కాళీమాత ఉపాసకులు
సెల్ : 9494231969

# శ్రీ సాయికృష్ణ ఎస్టేట్స్

# 41-1/19-13/A, Beside VMC Reading Room,
Balaji Nagar, Krishna Lanka,VIJAYAWADA-520 013.
Cell : 9299555555